# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.13-03-2015 శుక్రవారము ఉదయం గం.11.30ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 10-03-2015.

సెక్రటరీ (FAC),
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/299- ది.27-02-2015 శుక్రవారము ఉదయం గం.11.30 ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/300- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వాంబేకాలనీ షాపింగ్ కాంప్లెక్సు నందలి షాపు నెం.1, 3, 4, 5, 6 & 9 లకు సంబంధించి ది.31-12-2014న గల టెండరు కం బహిరంగ వేలము నోటీసును ది.4-1-2015న ఈనాడు దినపత్రిక, సిటి ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.19-01-2015న టెండరు కం బహిరంగ వేలమును నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలమునకు షాపు నెం.1, 5, 6 & 9లకు మాత్రమే టెండర్లు దాఖలు అయినవి. సదరు టెండరు వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| షాపు నెం. | షాపు విస్తీర్ణము చ.అ. లలో | నెలసరి అద్దె రూ. | టెండరు దారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ రూ. | సీల్డు టెండరులో ఆఫరు చేసిన గుడ్‌విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 120 | 2,500 | పి.అనిల్ కుమార్ | 72,000 | 74,445 | 75,000 | 18,000 | సింగిల్ టెండర్ |
| 5 | 120 | 2,500 | పి.అనిల్ కుమార్ | 72,000 | 74,889 | 75,000 | 18,000 | సింగిల్ టెండర్ |
| 6 | 120 | 2,500 | పి.అనిల్ కుమార్ | 72,000 | 75,888 | 76,000 | 18,000 | సింగిల్ టెండర్ |
| 9 | 120 | 2,500 | యస్.దుర్గ | 72,000 | 72,500 | 73,000 | 18,000 | సింగిల్ టెండర్ |

పై పట్టిక నందు పేర్కొనిన షాపు నెం.1 మరియు 5 లకు నిర్వహించబడిన టెండరు కం బహిరంగ వేలము నందు **శ్రీ పి.అనిల్ కుమార్ గారు** హెచ్చు మొత్తము గుడ్‌విల్ అనగా ఒక్కొక్క షాపునకు **రూ.75,000/-లు** ఆఫరు చేసియున్నారు. సదరు పట్టిక నందు పేర్కొనిన ఒక్కొక్క షాపునకు నెలకు రూ.2,500/-లు అద్దె చెల్లించే పద్ధతిపై 3 సంవత్సరములకుగాను లీజుకు కేటాయించవచ్చును.

పై పట్టిక నందు పేర్కొనిన షాపు నెం.6నకు నిర్వహించబడిన టెండరు కం బహిరంగ వేలము నందు **శ్రీ పి.అనిల్ కుమార్ గారు** హెచ్చు మొత్తము గుడ్ విల్ అనగా **రూ.76,000/-లు** ఆఫరు చేసియున్నారు. సదరు పట్టిక నందు పేర్కొనిన షాపునకు నెలకు రూ.2,500/-లు అద్దె చెల్లించే పద్ధతిపై 3 సంవత్సరములకుగాను లీజుకు కేటాయించవచ్చును.

పై పట్టిక నందు పేర్కొనిన షాపు నెం.9నకు నిర్వహించబడిన టెండరు కం బహిరంగ వేలము నందు **శ్రీమతి యస్.దుర్గ గారు** హెచ్చు మొత్తము గుడ్ విల్ అనగా **రూ.73,000/-లు** ఆఫరు చేసియున్నారు. సదరు పట్టిక నందు పేర్కొనిన షాపునకు నెలకు రూ.2,500/-లు అద్దె చెల్లించే పద్ధతిపై 3 సంవత్సరములకుగాను లీజుకు కేటాయించవచ్చును.

వాంబేకాలనీ షాపింగ్ కాంప్లెక్సు నందలి షాపు నెం.1, 5, 6 & 9లకు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ కంటే హెచ్చు మొత్తమును ఆఫరు చేసిన వారి టెండర్లను ఆమోదించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N3-128615/2012).

3/301- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కుందావారి కండ్రిక కాంప్లెక్సు నందలి షాపు నెం.4, 5, 6 & 8 లకు సంబంధించి ది.31-12-2014న గల టెండరు కం బహిరంగ వేలము నోటీసును ది.4-1-2015న ఈనాడు దినపత్రిక, సిటీ ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.19-01-2015న టెండరు కం బహిరంగ వేలమును నిర్వహించడమైనది. సదరు టెండరు వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| షాపు నెం. | షాపు విస్తీర్ణము చ.అ. లలో | నెలసరి అద్దె రూ. | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ రూ. | సీల్డు టెండరులో ఆఫరు చేసిన గుడ్‌విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 4 | 50.41 | 515 | కె.పాండు రంగా రావు | 6,180 | 6,500 | 7,000 | 1,600 | సింగిల్ టెండర్ |
| 5 | 50.41 | 515 | కె.పాండు రంగా రావు | 6,180 | 6,500 | 7,000 | 1,600 | సింగిల్ టెండర్ |
| 6 | 50.41 | 515 | కె.పాండు రంగా రావు | 6,180 | 6,500 | 7,000 | 1,600 | సింగిల్ టెండర్ |
| 8 | 50.41 | 515 | కె.పాండు రంగా రావు | 6,180 | 6,500 | 7,000 | 1,600 | సింగిల్ టెండర్ |

పై పట్టిక నందు పేర్కొనిన షాపు నెం.4, 5, 6 & 8లకు నిర్వహించబడిన టెండరు కం బహిరంగ వేలము నందు **శ్రీ కె. పాండురంగా రావు గారు** హెచ్చు మొత్తము గుడ్ విల్ అనగా ఒక్కొక్క షాపునకు **రూ.7,000/-లు** ఆఫరు చేసియున్నారు. సదరు పట్టిక నందు పేర్కొనిన ఒక్కొక్క షాపునకు నెలకు రూ.515/-లు అద్దె చెల్లించే పద్ధతిపై 3 సంవత్సరములకుగాను లీజుకు కేటాయించవచ్చును.

కుందావారి కండ్రిక కాంప్లెక్సు నందలి షాపు నెం.4, 5, 6 & 8లకు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ కంటే హెచ్చు మొత్తమును ఆఫరు చేసిన వారి టెండర్లను ఆమోదించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.N3-111004/2014).

4/302- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఇందిరా గాంధి మున్సిపల్ స్టేడియం ప్రక్కన గల డ్వాక్రా బజారులో గల ఖాళీ షాపు నెం.1, 2, మరియు 3 లను ది.31-12-2014న గల టెండరు కం బహిరంగ వేలము నోటీసును ది.4-1-2015న ఈనాడు దినపత్రిక, సిటి ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.19-01-2015న టెండరు కం బహిరంగ వేలమును నిర్వహించడమైనది. సదరు టెండరు వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| షాపు నెం. | షాపు విస్తీర్ణము చ.అ. లలో | నెలసరి అద్దె రూ. | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ రూ. | సీల్డు టెండరులో ఆఫరు చేసిన గుడ్‌విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 120 | 3500 | **యం.శ్రీనివాసరావు** | **1,50,000** | 4,01,001 | **8,78,000** | **37,500** |
| | | | టి.హరి మహిమ | 1,50,000 | 3,00,000 | 8,77,000 | 37,500 |
| | | | జి.రవితేజ | 1,50,000 | 4,33,333 | 8,25,000 | 37,500 |
| | | | టి.శ్యామ్ కుమార్ | 1,50,000 | 1,99,999 | 8,00,000 | 37,500 |
| | | | పి.సురాన | 1,50,000 | 1,71,000 | 5,80,000 | 37,500 |
| | | | యస్.సుబ్బారావు | 1,50,000 | 0 | 5,50,000 | 37,500 |
| | | | వై.ప్రభుజీ | 1,50,000 | 2,50,000 | 0 | 37,500 |
| | | | ఐ.అరవింద్ | 1,50,000 | 1,99,999 | 2,40,000 | 37,500 |
| | | | పి.రమేష్ | !,50,000 | 1,61,000 | 1,60,000 | 37,500 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| **2** | **120** | **3500** | **యం.శ్రీనివాస రావు** | **1,50,000** | 4,11,111 | **8,15,000** | **37,500** |
| | | | జె. సురాన | 1,50,000 | 1,70,000 | 8,10,000 | 37,500 |
| | | | యం.విజయ కుమార్ | 1,50,000 | 0 | 6,50,000 | 37,500 |
| | | | జి.రవితేజ | 1,50,000 | 4,33,333 | 6,10,000 | 37,500 |
| | | | ఆర్.శ్రీనివాస్ | 1,50,000 | 2,75,000 | 0 | 37,500 |
| 3 | 120 | 3500 | **టి.శ్యామ్ కుమార్** | **1,50,000** | 1,77,777 | **7,51,000** | **37,500** |
| | | | బి.సత్యనారాయణ | 1,50,000 | 2,50,000 | 7,50,000 | 37,500 |
| | | | యస్.సుబ్బారావు & యం.విజయ కుమార్ | 1,50,000 | 0 | 7,25,000 | 37,500 |
| | | | జి.రవితేజ | 1,50,000 | 4,33,333 | 7,06,000 | 37,500 |

పై పట్టిక నందు షాపు నెం.1నకు నిర్వహించబడిన టెండరు కం బహిరంగ వేలము నందు **శ్రీ యం.శ్రీనివాసరావు గారు** హెచ్చు మొత్తము గుడ్ విల్ అనగా **రూ.8,78,000/-లు**

ఆఫరు చేసియున్నారు. సదరు షాపునకు నెలకు రూ.3500/-లు అద్దె చెల్లించే పద్ధతిపై 3 సంవత్సరములకుగాను లీజుకు కేటాయించవచ్చును.

పై పట్టిక నందు షాపు నెం. 2నకు నిర్వహించబడిన టెండరు కం బహిరంగ వేలము నందు **శ్రీ యం.శ్రీనివాసరావు గారు** హెచ్చు మొత్తము గుడ్ విల్ అనగా **రూ.8,15,000/-లు** ఆఫరు చేసియున్నారు. సదరు షాపునకు నెలకు రూ.3500/-లు అద్దె చెల్లించే పద్ధతిపై 3 సంవత్సరములకుగాను లీజుకు కేటాయించవచ్చును.

పై పట్టిక నందు షాపు నెం.3నకు నిర్వహించబడిన టెండరు కం బహిరంగ వేలము నందు **శ్రీ టి.శ్యామ్ కుమార్ గారు** హెచ్చు మొత్తము గుడ్ విల్ అనగా **రూ.7,51,000/-లు** ఆఫరు చేసియున్నారు. సదరు షాపునకు నెలకు రూ.3500/-లు అద్దె చెల్లించే పద్ధతిపై 3 సంవత్సరములకుగాను లీజుకు కేటాయించవచ్చును.

ఇందిరా గాంధి మున్సిపల్ స్టేడియం ప్రక్కన గల డ్వాక్రా బజారులో గల షాపు నెం.1, 2 మరియు 3 లకు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్‌నకు హెచ్చు మొత్తము ఆఫరు చేసిన వారి టెండర్లును ఆమోదించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది..
(Rc.N5-102723/2015).

5/303- స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.59/1773, తేది.31-05-2014 నందు రాజరాజేశ్వరిపేట అజిత్ సింగ్ నగర్ మరియు ప్రకాష్ నగర్ నందలి చేపల మార్కెట్లలోని ప్లాట్ ఫారములు ఆయా ఏరియాలలో రోడ్డు ప్రక్కన మరియు వీధుల వెంట తిరిగి చేపలు అమ్ముకొనే చిరు వ్యాపారులను ఎన్యూమరేట్ చేసి లాటరీ పద్ధతి ద్వారా నెలకు అద్దె రూ.500/-లు అద్దె ప్రతిపధికన 6 నెలల అద్దె అనగా రూ.3,000/- సెక్యూరిటీ డిపాజిట్‌గా వసూలు చేసి ఒక సంవత్సర కాలమునకు మాత్రమే లీజు కిచ్చుటకు తీర్మానించటమైనది.

స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.59/1773, తేది.31-05-2014 ననుసరించి రాజరాజేశ్వరిపేట అజిత్ సింగ్ నగర్ మరియు ప్రకాష్ నగర్ నందలి ఏరియాలలో రోడ్డు ప్రక్కన మరియు వీధుల వెంట తిరిగి చేపల అమ్ముకొనే చిరు వ్యాపారులను ఎన్యూమరేట్ చేసి వారి వివరములను స్థాయీ సంఘము వారి ముందు ఉంచగా స్థాయీ సంఘము వారు, వారి తీర్మానము నెం.224, తేది.8-1-2015 నందు ప్రకాష్ నగర్ చేపల మార్కెట్ నందలి 32 ప్లాట్ ఫారములు మరియు 10 డ్రస్సింగ్ స్టాల్స్ మొత్తము 42ను పాయకాపురం పోలీసు స్టేషన్ రోడ్డు ప్రక్కన చేపల వ్యాపారము చేయు 45 మంది చేపల వ్యాపారస్తులకు లాటరీ ద్వారా కేటాయించుటకుగాను రాజరాజేశ్వరిపేట మరియు అజిత్‌సింగ్ నగర్ ఏరియాలకు సంబంధించి సమర్పించిన 83 మంది చేపల వ్యాపారస్థుల సంఖ్యను పరిశీలనార్థము వాయిదా వేసినారు.

కనుక స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.224, తేది.8-1-2015 ననుసరించి ప్రకాష్ నగర్ చేపల మార్కెట్ నందలి ప్లాట్ ఫారములు మరియు డ్రస్సింగ్ స్టాల్స్ కేటాయింపు నిమిత్తముగా ఆర్.సి.ఎన్3-108570/2014, ది.13-01-2015 ద్వారా 45 మంది చేపల వ్యాపారస్థులకు నోటీసును జారీ చేసి వారి వారి అర్జీలు మరియు 2 పాస్ పోర్టు సైజ్ ఫోటోలు మరియు ఆధార్ కార్డు కాపీలను ది.19-01-2015వ తేది లోపుగా ఆఫీసునకు సమర్పించవలసినదిగా తెలియపర్చి, ఆ తదుపరి సదరు 45 మంది చేపల వ్యాపారస్తుల అర్జీలు ఆఫీసునకు అందిన తదుపరి ది.21-01-2015న ఎస్టేట్స్ సెక్షన్ నందు సాయంత్రం గం.4.00లకు లాటరీ నిర్వహించబడినది. సదరు లాటరీ నందు ప్లాట్ ఫారములు మరియు డ్రస్సింగ్ స్టాల్స్‌ను పొందిన 42 మంది పేర్లు, వారి చెల్లించిన సెక్యూరిటీ డిపాజిట్‌ల వివరములు

మరియు వారి యొక్క ఆధార్ కార్డు నెంబర్లను ఈ క్రింది పట్టిక నందు చూపబడినవి.

| వ. నెం. | చేపల వ్యాపారి పేరు మరియు తండ్రి/ భర్త పేరు | లాటరీ ద్వారా పొందిన ప్లాట్ ఫారం/డ్రస్సింగ్ స్టాల్ నెం. | చెల్లించిన మొత్తము రూ. | చలాన నెం, తేది. | ఆధార్ కార్డు నెంబరు |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | కట్టా రాఘవులు, S/o. శేషయ్య | PF1 | 3000 | 45030487, 23-01-2015 | 402954087468 |
| 2 | కుంభా నాంచారయ్య, S/o.కనకయ్య | PF2 | 3000 | 45030494, 23-01-2015 | 966123970739 |
| 3 | పఠాన్ .రఫీ, S/o.Bada Bacha | PF3 | 3000 | 45030610, 27-01-2015 | 451550127976 |
| 4 | మేడా వెంకట దుర్గారావు, S/o.కోటేశ్వరరావు | PF4 | 3000 | 45030472, 23-01-2015 | 600591723850 |
| 5 | గరిక శ్రీనివాస రావు, S/o.అప్పయ్య | PF5 | 3000 | 45030458, 23-01-2015 | 544192028120 |
| 6 | సవలవరపు రవి కుమార్, S/o.శ్రీరాములు | PF6 | 3000 | 45030616, 27-01-2015 | 822670456456 |
| 7 | మర్రి తాయరమ్మ, W/o.రామ్మోహనరావు | PF7 | 3000 | 45030672, 28-01-2015 | 721767247101 |
| 8 | కుంభా తిరుపతయ్య, S/o.కనకయ్య | PF8 | 3000 | 45030479, 23-01-2015 | 792677364914 |
| 9 | మేడా వెంకటేశ్వర రావు, S/o.నాగేశ్వరరావు | PF9 | 3000 | 45030461, 23-01-2015 | 634368239203 |
| 10 | జావగల రమణమ్మ, W/o.హనుమంతరావు | PF10 | 3000 | 45030483, 23-01-2015 | 811107519188 |
| 11 | దేవరకొండ రామయ్య, S/o.రాఘవయ్య | PF11 | 3000 | 45030480, 23-01-2015 | 792358650798 |
| 12 | మేడా బాలస్వామి, S/o.అంకమ్మ | PF12 | 3000 | 45030465, 23-01-2015 | 402373489397 |
| 13 | కందుల పాండు, S/o.వీరయ్య | PF13 | 3000 | 45030456, 23-01-2015 | 464028450074 |
| 14 | కందుల వెంకటేశ్వరరావు, S/o.వీరరాఘవులు | PF14 | 3000 | 45030455, 23-01-2015 | 591777367403 |
| 15 | గరిక కోటయ్య, S/o.అప్పయ్య | PF15 | 3000 | 45030453, 23-01-2015 | 973332535089 |
| 16 | కుంభా నాంచారమ్మ, W/o.వెంకటేశ్వరరావు | PF16 | 3000 | 45030467, 23-01-2015 | 599837050138 |
| 17 | కుంభా సురేష్ కుమార్, S/o.శివశంకర్ | PF17 | 3000 | 45030488, 23-01-2015 | 349298650532 |
| 18 | బాపట్ల పొండమ్మ, W/o.అంకమ్మ రావు | PF18 | 3000 | 45030578, 27-01-2015 | 240783118689 |
| 19 | కట్టా వెంకటేశ్వరరావు, S/o.నాగభూషణం | PF19 | 3000 | 45030486, 23-01-2015 | 966702307859 |
| 20 | బొజ్జగాని సూర్యకాంతారావు, S/o.నారాయణ | PF20 | 3000 | 45030474, 23-01-2015 | 543262988916 |
| 21 | శనపతి వెంకటేశ్వరరావు, S/o.సోమయ్య | PF21 | 3000 | 45030462, 23-01-2015 | 794388539804 |
| 22 | ఎలాగ చెంచమ్మ , W/o.కృష్ణారావు | PF22 | 3000 | 45030579, 27-01-2015 | 391375483830 |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
|---|---|---|---|---|---|
| 23 | కూతాడి వీరమ్మ, W/o.నాగేశ్వరరావు | PF23 | 3000 | 45030466, 23-01-2015 | 266613981631 |
| 24 | మెలికా గంగమ్మ, W/o. మల్లేశ్వర రావు | PF24 | 3000 | 45030582, 27-01-2015 | 302939347763 |
| 25 | కుంభా దాసు, S/o.కనకయ్య | PF25 | 3000 | 45030468, 23-01-2015 | 400156089667 |
| 26 | మెలిక వెంకాయమ్మ, W/o.అంకమ్మ రావు | PF26 | 3000 | 45030581, 27-01-2015 | 442785859296 |
| 27 | కూతడి నాగరాజు, S/o.సుబ్బారావు. | PF27 | 3000 | 45030471, 23-01-2015 | 999834196287 |
| 28 | మేడా శంకర్, S/o.ఆంజనేయులు | PF28 | 3000 | 45030459, 23-01-2015 | 353418739245 |
| 29 | కుంభా శ్రీను, S/o.సుబ్బారావు | PF29 | 3000 | 45030457, 23-01-2015 | 235233774549 |
| 30 | కుంభా రామాంజమ్మ, W/o.దాసు | PF30 | 3000 | 45030473, 23-01-2015 | 426219447026 |
| 31 | బండి రామారావు, S/o.బసవయ్య | PF31 | 3000 | 45030476, 23-01-2015 | 238743766223 |
| 32 | కుంభా గంగ, W/o.కుంభా బాలారాజు | PF32 | 3000 | 45030477, 23-01-2015 | 680787817488 |
| 33 | దేవరకొండ సోమేశ్వరరావు, S/o.రామస్వామి | DS33 | 3000 | 45030460, 23-01-2015 | 242309299827 |
| 34 | ఇల్లా జ్యోతి, W/o.కోటయ్య | DS34 | 3000 | 45030583, 27-01-2015 | 323663258465 |
| 35 | పాలపర్తి ఆదెమ్మ, W/o.రవి | DS35 | 3000 | 45030495, 23-01-2015 | 873955486124 |
| 36 | మేడా అనురాధ, W/o.రమేష్ | DS36 | 3000 | 45030464, 23-01-2015 | 214916349085 |
| 37 | కట్టా నాగ కుమారి, W/o.శ్రీనివాసరావు | DS37 | 3000 | 45030470, 23-01-2015 | 416251111456 |
| 38 | మెలికే దుర్గమ్మ, W/o.దుర్గారావు | DS38 | 3000 | 45030586, 27-01-2015 | 491897956213 |
| 39 | కుంభా పార్వతి, W/o.కొండా | DS39 | 3000 | 45030469, 23-01-2015 | 508724316115 |
| 40 | మెలిక వెంకటేశ్వరమ్మ, W/o. రాంబాబు | DS40 | 3000 | 45030585, 27-01-2015 | 527905579710 |
| 41 | సాల రవి, S/o లాజరు | DS41 | 3000 | 45030493, 23-01-2015 | 709566683683 |
| 42 | ఇల్లా దుర్గమ్మ, W/o.దుర్గారావు | DS42 | 3000 | 45030584, 27-01-2015 | 885177069799 |
| **చెల్లించిన మొత్తము రూ.** | | | **1,26,000** | | |

**స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.59/1773, తేది.31-05-2014** ననుసరించి పైన పేర్కొన్న ఫ్లాట్ ఫారములు మరియు డ్రస్సింగ్ స్టాల్ ఒక్కింటికి నెలకు రూ.500/-లు అద్దె గాను మరియు 6 నెలల అద్దె మొత్తమును సెక్యూరిటీ డిపాజిట్‌గాను వసూలు చేసి, **ఒక సంవత్సర కాలమునకు మాత్రమే లీజుకు కేటాయించుటకు** తీర్మానము చేయబడినది.

కనుక సదరు తీర్మానము ననుసరించి పై పట్టికలో పేర్కొన్న 42 మంది చేపల వ్యాపారస్థుల నుండి ఒక్కొక్కరి నుండి 6 నెలల అద్దె అనగా రూ.3,000/- సెక్యూరిటీ డిపాజిట్‌గా సర్కిల్-2 సిటిజన్ చార్టర్ కౌంటర్ నందు చలానాల ద్వారా నగదును కట్టించటబడినదని తెలియపర్చుతూ, సదరు 42 మంది చేపల వ్యాపారస్థులకు లాటరీ ద్వారా పొందిన ఫ్లాట్ ఫారములు / డ్రస్సింగ్ స్టాల్‌ను ఒక సంవత్సర కాలమునకు మాత్రమే లీజుకు

కేటాయింపు చేయుచూ ది.16-02-2015న ఉత్తర్వులు జారీ చేయబడినవని తెలియపర్చుచూ, స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N3-108570/2014)

6/304- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో **ముక్కా వెంకట రమణ హైమవతి గార్ల కళ్యాణమండపమును** శ్రీ వి.పరమేశ్వర రావు గారికి మొట్ట మొదటిసారిగా ది.17-05-2005 నుండి 3 సం.ల పాటు లీజుకిచ్చిన దరిమిల, 33 1/3% అద్దె పెంపుదలపై ది.19-08-2008 నుండి 18-08-2011 వరకు సంవత్సరమునకు అద్దె రూ.1,09,329లు చెల్లించు పద్ధతిపై, మరియొక 3 సం.లు లీజు పొడిగించుట జరిగినది. కానీ ది.19-08-2011 నుండి ది.18-08-2014 వరకు మార్కెట్ విలువ ఆధారముగా (@Rs.68.75 per Sq. ft.) సదరు అద్దెను రూ.2,08,313/-లుగా నిర్ణయించి, లీజు మరియొక 3 సం.లు పెంచుట జరిగినది. దానిపై సదరు లీజుదారుడు అభ్యంతరము తెలియచేయుచూ, నగరములోని అన్ని కళ్యాణమండపములకు 33 1/3% అద్దె పెంపుదలపై లీజు కొనసాగింపు జరుగుచున్నదని అందుకు విరుద్ధముగా జరుగుచున్న విషయములో కోర్టులలో దావాలు దాఖలు చేసిన మీదట వారందరికి 33 1/3% అద్దె పెంపుదల అమలు చేసియున్నారని, కనుక తనకు కూడా అదే విధముగా 33 1/3% అద్దె పెంపుదలపై ది.19-08-2011 నుండి ది.18-08-2014 వరకు యిచ్చిన లీజుకాలమునకు అద్దె పెంపుదల అమలుచేయవలెనని, తదుపరి 3 సం.లు లీజుకాలము కూడా అదే దామాషాలో లీజు కొనసాగించవలసినదిగా కోరిన మీదట, సదరు విషయము పరిశీలించగా, నగరము నందుగల కళ్యాణమండపాలను యిందుతో జతచేయబడిన జాబితాలో పేర్కొనిన విధముగా 33 1/3 శాతము అద్దె పెంపుదల అమలు చేయబడి నందున, ప్రస్తుత ముక్కా వెంకట రమణ హైమవతి గార్ల కళ్యాణమండపమునకు మాత్రమే మార్కెట్ విలువ ఆధారముగా అద్దె పెంపుదల చేయబడినందున, అర్జీదారుని విన్నపము సమంజసముగా వున్నందున, సదరు అర్జీదారుడు కోరిన విధముగా నగరములోని యితర కళ్యాణమండపముల వారి విషయములో అమలుచేసిన విధముగానే, ది.19-08-2011 నుండి ది.18-08-2014 వరకు 33 1/3% అద్దె పెంపుదల అమలు చేసి, అనగా సంవత్సరపు అద్దె రూ.1,45,768లు చొప్పున సవరించుటకు మరియు సదరు లీజు 12 సం.ల లోపు ఉన్నందున (9 సం.లు పూర్తగును) ది.19-08-2014 నుండి ది.18-08-2017 వరకు 33 1/3% అద్దె పెంపుదలపై అనగా సం.నకు రూ.1,94,352 అద్దెపై మరొక 3 సం.ల కాలము లీజు కొనసాగించుటకు మరియు సదరు కళ్యాణమండపము నందు లీజుదారుడు రోజుకు ఒక ఫంక్షనుకు గరిష్టముగా రూ.1000/-లు అద్దె వసూలు చేసుకొను నిబంధనపై, తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచుగా

స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.219, ది.22-12-2014 ద్వారా ఆఫీసు వారు నిర్ణయించిన అద్దెను వసూలు చేయుటకు మరియు కాలపరిమితి ముగిసినందున, గుడ్‌విల్ నిర్ణయించి టెండర్లు పిలువవలసినదిగా తీర్మానించియున్నారు.

అందుపై సదరు లీజుదారుడు గౌరవ హైకోర్టు నందు 30-12-2014న W.P.No.41019/2014 మరియు ది.09-01-2015న W.P.No.212/2015ను దాఖలు చేసియున్నారు. సదరు W.P.No.212/2015పైన ది.13-01-2015న గౌరవ హైకోర్టు వారు G.O.Ms.No.389 MA & UD (K1) Dept., dt.24-09-2004 ననుసరించి 12 సంవత్సరములలోపు ఉన్న లీజులను ప్రస్తుత అద్దెపై 33 1/3% అద్దె పెంపుదల చేసి లీజుకాలము పొడిగించవలసినదిగా మరియు ది.22-12-2014న గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.219, సదరు G.O. నకు విరుద్ధముగా వున్నదని ఉత్తర్వులు జారీచేసియున్నారు.

కావున, పై విషయములను పున:పరిశీలన చేసి ది 19-8-2011 నుండి 18-8-2014 వరకు 33 1/3% అద్దె పెంపుదలపై రూ.1,45,768/-లకు మరియు 12 సంవత్సరములు లోపుగా లీజు వున్నందున ది19-08-2014 నుండి ది.18-08-2017 వరకు 33 1/3% అద్దె పెంపుదలపై సం.నకు రూ.1,94,352/- లుపై లీజును పొడిగించుటకు గాను తగు నిర్ణయము తీసుకొనుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎన్4-355 / 2005)

7/305- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన చిట్టినగర్ కమర్షియల్ కాంప్లెక్సు-1 లో గల ఖాళీ షాపు నెం.3, 4 & 5 లకు ది.31-12-2014న గల టెండర్-కం-బహిరంగ వేలము నోటీసును ది.04-01-2015న ఈనాడు దినపత్రిక, సిటి ఎడిషన్ నందు ప్రకటన ఇవ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.19-01-2015న టెండర్-కం-బహిరంగ వేలమును నిర్వహించడమైనది. సదరు టెండరు వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలియజేయబడినవి.

| షాపు నెం. | షాపు విస్తీర్ణము చ.అ. లలో | నెలసరి అద్దె రూ. | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ రూ. | సీల్డు టెండరులో ఆఫరు చేసిన గుడ్‌విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 3 | 48 | 916 | **వై.శ్రీనివాసరావు** | **10,000** | **11,000** | **13,500** | **2,500** |
| | | | బి.కోటేశ్వరమ్మ | 10,000 | 10,000 | 12,500 | 2,500 |
| 4 | 48 | 916 | **వై.శ్రీనివాసరావు** | **10,000** | **13,000** | **20,000** | **2,500** |
| | | | బి.రామప్రసాద్ నాయక్ | 10,000 | 10,000 | 19,000 | 2,500 |
| | | | షేక్ తాజ్ | 10,000 | 12,000 | 18,000 | 2,500 |
| 5 | 48 | 916 | **లంకలపల్లి ప్రసాద్** | **10,000** | **14,000** | **17,000** | **2,500** |
| | | | బూక్యా మంగ్యా | 10,000 | 10,000 | 16,000 | 2,500 |
| | | | మల్లెపు సురేష్ | 10,000 | 11,700 | 14,000 | 2,500 |
| | | | వై.శ్రీనివాసరావు | 10,000 | 12,000 | 0 | 2,500 |

పై పట్టిక నందు **షాపు నెం.3నకు** నిర్వహించబడిన టెండరు కం బహిరంగ వేలము నందు **శ్రీ వై.శ్రీనివాసరావు గారు** హెచ్చు మొత్తము గుడ్ విల్ అనగా **రూ.13,500లు** ఆఫరు చేసియున్నారు. సదరు షాపునకు నెలకు రూ.916/-లు అద్దె చెల్లించే పద్ధతిపై 3 సంవత్సరములకుగాను లీజు కేటాయించవచ్చును.

పై పట్టిక నందు **షాపు నెం.4నకు** నిర్వహించబడిన టెండరు కం బహిరంగ వేలము నందు **శ్రీ వై.శ్రీనివాసరావు గారు** హెచ్చు మొత్తము గుడ్ విల్ అనగా **రూ.20,000లు** ఆఫరు చేసియున్నారు. సదరు షాపునకు నెలకు రూ.916/-లు అద్దె చెల్లించే పద్ధతిపై 3 సంవత్సరములకుగాను లీజు కేటాయించవచ్చును.

పై పట్టిక నందు **షాపు నెం.5నకు** నిర్వహించబడిన టెండరు కం బహిరంగ వేలము నందు **శ్రీ లంకలపల్లి ప్రసాద్ గారు** హెచ్చు మొత్తము గుడ్‌విల్ అనగా **రూ.17,000లు** ఆఫరు చేసియున్నారు. సదరు షాపునకు నెలకు రూ.916/-లు అద్దె చెల్లించే పద్ధతిపై 3 సంవత్సరములకుగాను లీజు కేటాయించవచ్చును.

చిట్టినగర్ కమర్షియల్ కాంప్లెక్సు - I నందలి షాపు నెం.3, 4 మరియు 5 లకు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్‌నకు హెచ్చు మొత్తము ఆఫరు చేసిన వారి టెండర్లను ఆమోదించు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(ఆర్.సి.ఎన్1-102623/2015)

8/306- మేనేజింగ్ డైరెక్టరు, APUFIDC, Hyderabad వారు ది.05.06.2013 న రూ.40.00 లక్షలను ప్రాజెక్ట్ ఇంప్లిమెంట్ యూనిట్ నిర్వహణ కొరకు టెక్నికల్ సిబ్బందిని నియమించుకుని వారి జీత భత్యముల నిమిత్తము నగరపాలక సంస్థ నిధులకు జమ చేసియున్నారు. ఆ మీదట JNNURM-BSUP Tool Kit లోని మార్గదర్శకాల ననుసరించి ప్రావీణ్యం గల IT ప్రొఫెషనల్స్‌ను నియమించుకొను నిమిత్తము APTS, Hyderabad వారి సూచన మేరకు M/s.Object Technology Solutions India Pvt. Ltd., హైదరాబాదు వారితో నగరపాలక సంస్థ ముగ్గురు (3) టెక్నికల్ సిబ్బందిని ఏర్పాటు చేయుట కొరకు 1 సంవత్సరము కాలమునకు ఒప్పందము కుదుర్చుకొనుట జరిగినది. ముగ్గురు టెక్నికల్ సిబ్బంది అనగా డేటా బేస్ అడ్మినిస్ట్రేటర్,జూ.ప్రోగ్రామరు మరియు డాట్‌నెట్ ప్రోగ్రామరులను నియమించుట జరిగినది. సదరు సిబ్బందికి జీత భత్యములు మొదటి సంవత్సరమునకు పూర్తిగా దీనికొరకు కేటాయించబడిన మొత్తము నుండి చెల్లించుట జరిగినది. దీనిని స్థాయీ సంఘము వారు వారి తీర్మానము నం.1526, తేది 20-12-13 ద్వారా అనుమతించుట జరిగినది. డేటా బేస్ అడ్మినిస్ట్రేటర్, జూ.ప్రోగ్రామరు నగరపాలక సంస్థ విధుల నుండి ది.20-10-2014 మరియు ది.20-07-2014 న తప్పుకొనుట జరిగినది. ప్రస్తుతము డాట్‌నెట్ ప్రోగ్రామరు మాత్రమే పనిచేయుచున్నారు. M/s Object Technology Solutions India Pvt. Ltd., హైదరాబాదు వారు, వారి సర్వీసు కాలమును మరియొక సంవత్సర కాలము పొడిగించి 15% జీత భత్యములు పెంచవలసినదిగా కోరియున్నారు. ఆ మీదట కమీషనరుగారి ఉత్తర్వుల ననుసరించి వారి జీత భత్యములు 10% మాత్రమే పెంచుటకు సదరు సర్వీసు అవసరమైనందున మరియుక సంవత్సర కాలము పొడిగించుటకు నిర్ణయించియున్నారు.

JNNURM-BSUP Tool Kit లోని మార్గదర్శకాల ననుసరించి రెండవ సంవత్సర కాలమునకు చెల్లించే జీత భత్యములను 25% అర్బన్ లోకల్‌బాడీ(నగరపాలక సంస్థ) మరియు 75% ప్రభుత్వము వారు భరించవలసియున్నది. అందుపై ప్రస్తుతము పనిచేయుచున్న డాట్‌నెట్ ప్రోగ్రామరు యొక్క సర్వీసు హౌసింగ్‌సెల్ యందు అవసరము వున్నందున, ఈ క్రింది పట్టిక యందు పొందుపరచబడిన జీతభత్యముల వివరములు మరియు 10% పెంచుతూ అగు ఖర్చును విశదము కొరకు వుంచడమైనది.

| హోదా | ప్రస్తుతము చెల్లించుచున్న జీతం EPF, Service Tax and Agency Commission లతో కలుపుకొని | 10% పెంచినచో చెల్లించవలసిన జీతం EPF, Service Tax and Agency Commission లతో కలుపుకొని | ప్రభుత్వ నిధుల నుండి భరించ వలసినది 75% | కార్పోరేషన్ నిధుల నుండి భరించ వలసినది 25% |
|---|---|---|---|---|
| డాట్‌నెట్ ప్రోగ్రామరు | 23,624.00 | 25,798.00 | 19,349.00 | 6,449.00 |

కావున JNNURM హౌసింగ్ సెల్‌నందు ప్రస్తుతము పనిచేయుచున్న ''డాట్‌నెట్ ప్రోగ్రామరు'' యొక్క సర్వీసు ఒక సంవత్సర కాలమునకు పొడిగించుచూ, 10% జీతమును పెంచు ప్రాతిపదికన అందుకు అగు వ్యయము 25% నగరపాలక సంస్థ నిధుల నుండి మరియు 75% ప్రభుత్వము వారు విడుదల చేసిన నిధుల నుండి పై సూచించిన విధముగా చెల్లించుటకు మరియు స్థాయి సంఘమువారి ఆమోదము పొందిన తదుపరి అమలులోనికి వచ్చు విధముగా ఆఫీసు వారు చేయు సూచన చదవడమైనది. (Rc.U3-126589-13)

9/307- విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములోని జిమ్‌లు స్టేడియంలు మరియు స్విమ్మింగ్ పూల్స్ నందు 10 మంది జిమ్ కోచ్‌లు, స్విమ్మింగ్ కోచ్‌లు 3, ఒక యోగా కోచ్ మరియు ఒక హాకీ కోచ్ మొత్తం కలిపి 15 మంది కోచ్‌లు కాంట్రాక్టు పద్ధతిపై 2006వ సంవత్సరం నుండి పనిచేయుచున్నారు.

పైన తెలుపబడిన కోచ్‌ల కాల పరిమితిని దఫ దఫాలుగా పొడిగించుట జరుగుచున్నది. ప్రస్తుతము స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.5/1719, తేది: 31-05-2014 ద్వారా జనవరి, 2014 నుండి డిసెంబరు, 2014 వరకు పొడిగించడమైనది. సదరు కోచ్‌ల అవసరము అవశ్యమైనందున సాధారణ షరతులకు లోబడి వారి నియామకపు కాల పరిమితి జనవరి, 2015 నుండి డిసెంబరు, 2015 వరకూ పొడిగించుచూ, గౌరవ మేయరు గారు సూచన మేరకు వారికి ప్రస్తుతము చెల్లించుచున్న గౌరవ వేతనము నెల 1కి రూ.4,000/-లు మరియు 5,000/-లకు బదులుగా అందరు కోచ్‌లకూ ఒకే విధంగా నెల 1కి రూ.6,000/-ల చొప్పున చెల్లించుటకుగాను అందులకుగాను సంవత్సరమునకు అగు వ్యయము మొత్తము రూ.10,80,000/-లను ఆమోదించుట కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.Sports-55316/2006).

10/308- శ్రీ.కె.కోటేశ్వరరావు, రిటైర్డు బిల్లు కలెక్టరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు తన భార్యకు ట్రీట్‌మెంట్ నిమిత్తము ది.12-02-2014 నుండి ది.17-02-2014 వరకు కామినేని హాస్పిటల్స్, యల్.బి.నగర్, హైదరాబాదు నందు ఇన్‌పేషంటుగా చేరి "RECURRENT VENTRAL HERNIA" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.1,54,659/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారికి పంపగా వారు వారి యొక్క లేఖ L.Dis.No.37277(1)/MA-B/2014, dt.12-12-14 నందు శ్రీ.కె.కోటేశ్వరరావు, రిటైర్డు బిల్లుకలెక్టరు, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.1,00,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. &F.W(K1) డిపార్టుమెంటు, ది.15-03-2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-05-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms. No.397 HM & FW (K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్, హైదరాబాదు వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.1,00,000/-లను (ఒక లక్ష రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ.కె.కోటేశ్వరరావు, రిటైర్డు బిల్లుకలెక్టరు విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C11-112509/2014)

11/309- శ్రీ బి. శ్రీనివాస రావు, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ ది.16-10-2014 గల అర్జీ నందు వారు ఎన్.ఆర్.ఐ. హాస్పిటల్, మంగళగిరి నందు ది.11-08-2014 నుండి ది.23-08-2014 వరకు "Hernia Operation" ట్రీట్‌మెంటు చేయించుకొనియున్నారని తెలియజేయుచూ, అందు నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.3,976/-లను మెడికల్ రియింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ ఆర్.సి.నెం.1334/GMR/G6II/2014, తేది.06-01-2015 నందు శ్రీ బి. శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.3,900/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.74, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.3,900/-లను (మూడు వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ బి. శ్రీనివాస రావు, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ

నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C24-150374/2014)

12/310- శ్రీ ఎ.వి.ప్రసాద రావు (కోడ్ నెం.3819) జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ ది.18-11-2014 గల అర్జీ నందు వారు ది.11-11-2014 నుండి ది.15-11-2014 వరకు ఆపిల్ డెంటల్ కేర్ హాస్పిటల్, విజయవాడ నందు డెంటల్ ట్రీట్‌మెంటు చేయించుకొనియున్నానని తెలియజేయుచూ, అందు నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.16,100/-లను మెడికల్ రియింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ మరియు హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.33/GDCH/Actt/2014, dt.30-12-2014 నందు శ్రీ ఎ.వి.ప్రసాదరావు, జూనియర్ అసిస్టెంట్ విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.10,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్. నెం.105, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ & హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.10,000/-లను (పది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ ఎ.వి.ప్రసాదరావు, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C24-155820/2014)

13/311- ది.28-02-2015వ తేదీన పదవీ విరమణ చేయుచున్న శ్రీ సిహెచ్.శివకుమార్, ఆఫీసు సబార్డినేట్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ యస్.ఏ.నెం.MC/ 004457 / S.P / P.2/ 2014-15, తేది.16-02-2015 నందు ఈ దిగువ తెల్పిన పించను లాభములను సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.9,015/-ల చొప్పున ది.01-03-2015 నుండి,
2) పదవీ విరమణ పారితోషకము రూ.5,29,238/-లు ఒకే మొత్తము గాను,
3) కుటుంబ పించను రూ.9,015/-లను పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది:09-02-2020 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:10-02-2020 నుండి నెలకు రూ.5,409/-ల చొప్పున చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీ సిహెచ్.శివకుమార్, ఆఫీసు సబార్డినేట్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C11-160841/2014)

14/312- శ్రీ యండి. ఖాదర్ బేగ్ గారు ది.28-10-2014 నాటి అర్జీలో విజయవాడ నగరపాలక సంస్థ హోల్‌సేల్ పూల మార్కెట్ నందు షాపు నెం.43రు గల షాపును తన వ్యాపార భాగస్వామి అయిన చిడగం వెంకటేశ్వర రావుతో కలిసి శ్రీ విజయలక్ష్మి ఫ్లవర్ స్టాల్ అను పేరుతో వ్యాపారము చేయుచున్నారనియూ, తన వ్యాపార భాగస్వామి అయిన చిడగం వెంకటేశ్వర రావు, లీజుదారుడు అనారోగ్య కారణముల రీత్యా, సదరు షాపు నందు తాను వ్యాపారము నిర్వహించుకొనుచున్నాననియూ, కావున సదరు షాపును తన పేరున మార్చవలసినదిగా కోరినారు.

ఇందుపై, ఆఫీసు రికార్డులను పరిశీలించగా, హోల్‌సేల్ ఫ్లవర్ మార్కెట్ నందలి షాపు నెం.43రుపై గుడ్‌విల్ రూ.40,000/-లను, సెక్యూరిటీ డిపాజిట్ రూ.4,032/-లను వసూలుచేసి చిరుగం వెంకటేశ్వర రావుకు సదరు షాపును నెలకు అద్దె రూ.672/-లుకు ది.01-05-2004 నుండి లీజుకు కేటాయించడమైనది. అర్జీదారుడు దాఖలు చేసిన పత్రములు పరిశీలించిన మీదట సదరు షాపు నందలి వ్యాపారమును లీజుదారునితో కలిసి

అర్జీదారుడు భాగస్వామ్య వ్యాపారము నిర్వహించుచున్నట్లున్నూ, లీజుదారుడైన చిరుగం వెంకటేశ్వర రావుకు అనారోగ్య కారణముల దృష్ట్యా తన వ్యాపార భాగస్వామ్య హక్కులను అర్జీదారునకు వదులుకొనినట్లు తెలియచున్నది. ప్రస్తుతము సదరు షాపునకు అద్దె నెలకు రూ.1,790లు, సదరు లీజుకాలము ది.30-04-2016 వరకు అమలులో ఉన్నది ప్రస్తుతము సదరు షాపు యొక్క లీజుకాలము 12 సంవత్సరముల లోపు ఉన్నది.

పై విషయములను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఎస్టేట్స్)-I గారు ధృవికరించినారు.

కౌన్సిల్ తీర్మానము నెం.1/183, ది.24-05-2013 ప్రకారము 30 నెలల అద్దె చెల్లించిన తదుపరి, ఈ క్రింద తెలియజేయబడిన నిబంధనలు పాటించిన షాపులకు పేరు మార్పు చేయవచ్చునని కౌన్సిల్ వారు తీర్మానమును ఆమోదించినారు.

1. ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ రికార్డుల ప్రకారము వ్యాపారము చేయుచున్న వారు తాము మాత్రమే వ్యాపారము నిర్వహించుచున్నట్లుగా అఫడవిట్ వారి యిష్ట ప్రకారము ప్రస్తుతము వ్యాపారము చేయుచున్న వారికి దాఖలుపరచునట్లుగా అంగీకార పత్రము సమర్పించవలసియున్నది.

2. భాగస్వాములైనచో, భాగస్వామ్య పత్రములు, విరమించుకొను పత్రములు సమర్పించవలెను.

3. Mutation Fees, Security Deposit లను చెల్లించి, పేరు మార్పు పొందిన వారితో విజయవాడ నగరపాలక సంస్థ లీజు నిబంధనల ప్రకారము అగ్రిమెంట్ చేసుకొనవలసియున్నది.

సబ్-లీజుదారులు / వ్యాపార భాగస్వాముల నుండి వసూలు చేయబడుతున్న Mutation Fee ను 24 నెలల అద్దెను 30 నెలల అద్దెగా పెంచి, వసూలు చేయుటకు కౌన్సిల్ వారు పైన తెలియజేసిన తీర్మానము ద్వారా ఆమోదించినారు.

కావున, సదరు షాపు నెం.43 నకు ప్రస్తుత అద్దె నెలకు రూ.1,790/-ల చొప్పున 30 నెలల అద్దె వెరశి రూ.53,700/-లు Mutation Fee గా ధరఖాస్తుదారుడు నుండి వసూలుచేసిన తదుపరి, షాపు నెం.43రును యండి.ఖాదర్ బేగ్ పేరున మార్పుచేయుటకు అనుమతి కోరుతూ ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.N1-32241/2004)

15/313- శ్రీ గాజుల సుబ్బారావు గారు ది.28-10-2014 నాటి అర్జీలో విజయవాడ నగరపాలక సంస్థ హోల్‌సేల్ పూల మార్కెట్ నందు షాపు నెం.13రు గల షాపును తన వ్యాపార భాగస్వామి అయిన బండారు ఏడుకొండలు గారితో కలిసి మేరి ప్రసన్న ఫ్లవర్ స్టాల్ (BKR) అను పేరుతో పూల వ్యాపారము జాయింట్‌గా నిర్వహించెడివారమనియూ, దరిమిలా బండారు ఏడుకొండలు గారు, లీజుదారుడు అనారోగ్య కారణముల రీత్యా, సదరు షాపు నందు నిర్వహించెడి వ్యాపారహక్కులను అర్జీదారునకు యిచ్చినందున సదరు వ్యాపారమును తానే నిర్వహించుకొనుచున్నాననియూ, కావున సదరు షాపును తన పేరున మార్చవలసినదిగా కోరినారు.

ఇందుపై, ఆఫీసు రికార్డులను పరిశీలించగా, హోల్‌సేల్ ఫ్లవర్ మార్కెట్ నందలి షాపు నెం.13రుపై గుడ్‌విల్ రూ.40,000లను, సెక్యూరిటీ డిపాజిట్ రూ.4,032లను వసూలుచేసి బండారు ఏడుకొండలుకు సదరు షాపును నెలకు అద్దె రూ.672లుకు ది.01-05-2004 నుండి లీజుకు కేటాయించడమైనది. అర్జీదారుడు దాఖలు చేసిన పత్రములు పరిశీలించిన మీదట సదరు షాపు నందలి వ్యాపారమును లీజుదారునితో కలిసి అర్జీదారుడు భాగస్వామ్య

వ్యాపారము నిర్వహించెడివారనియూ, లీజుదారుడైన బండారు ఏడుకొండలుకు అనారోగ్య కారణముల దృష్ట్యా తన వ్యాపార భాగస్వామ్య హక్కులను అర్జీదారునకు వదులుకొనినట్లు తెలియచున్నది. ప్రస్తుతము సదరు షాపునకు అద్దె నెలకు రూ.1,593/-లు, సదరు లీజుకాలము ది.30-04-2016 వరకు అమలులో ఉన్నది ప్రస్తుతము సదరు షాపు యొక్క లీజుకాలము 12 సంవత్సరముల లోపు ఉన్నది. సదరు షాపు నందు ప్రస్తుతము అర్జీదారుడు పూల వ్యాపారము నిర్వహించుచున్నాడు.

పై విషయములను రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఎస్టేట్స్)-I గారు ధృవికరించినారు.

